# డియర్ వీరప్పన్....

"నరహంతకుడు, అడవిదొంగ ఏనుగు దంతాలూ గంధపు చెక్కల స్మగ్లర్ అ యా రకర కాల బిరుదులు కలిగిన-

శ్రీ వీరప్పన్ గారికీ - నమస్తే,

నా పేరు పి.రావణ. ఇదేమిటి? నక్కీరన్ ల్ నుంచి కబురొస్తుందనుకుంటే వీడెవడినుంచో ఉత్త చ్చిందని ఆశ్చర్యపోతున్నారా? మీకా ఆశ్చర్యం వద్దు. ప్రతిరోజూ పత్రికల్లో రెగ్యులర్‌గా పడుతున్న మీ వార్తలని క్రమం తప్పకుండా చదువుతూ ఉండ బట్టలేక రాస్తున్న ఉత్తరమిది. దయచేసి సావధానంగా చదవండి.

మొన్నే రోజు స్టేట్‌మెంట్‌లో మీమీదున్న కేసులన్నీ ఎత్తివేసి మీకు క్షమాభిక్ష పెడితే ఈ సంఘంలో పౌరుడిలా 'స్వేచ్ఛ'గా బ్రతుకుతానని అలా బ్రతకాలని ఉందనీ అన్నారు. స్వేచ్ఛా? ఏం స్వేచ్ఛ? మేం గిరిగీసుకుని పెట్టుకున్న ఎన్నో కట్టుబాట్ల నడుమ హాయిగా, మనసులో ఉన్న ఆనందం మొత్తం వ్యక్తమయ్యేలా మనసారా గట్టిగా నవ్వలేం. చుట్టూ ఉండే మనుషుల మధ్య అంత పెద్దగా నవ్వడం కల్చర్ అనిపించుకోదు.




ఎక్కడో చదివాను. ఈ ఫాల్సు ప్రిస్టేజి మన మైన పనులని కూడా హాయిగా చేసుకోనివ్వదుట-ఆఖర ఏడవడం కూడా. అంతెందుకు, మా చుట్టుప్రక్కల ప రాల్లో మీ అంత గొప్పగా మీసాలు పెంచుకున్న వారెవరైన ఉన్నారేమో చూడండి. చెబ్తున్నాగా. ట్రిమ్‌గా కట్ చేసుకో . లేకపోతే కల్చర్ అనిపించుకోదు.

మనిషనే వాడు తన కోసం కాక ఇతరుల ం బ్రతుకుతున్నట్లుగా మారిపోయిన సమాజమిది. స్వేచ్ఛ ఏది చేయాలన్నా ఎవరైనా ఏమైనా అనుకుంటారేమో అ సందేహం కలుగుతుంది మా వాళ్ళకి. మీకెందుకండీ స్వేచ్ఛ? హాయిగా వీటిన్నిటికీ అతీతంగా అడవిలోనే ఉ క!?

వీలైతే ఓసారి మారువేషంలో మా ఊరొ చూడండి. పదేళ్ళ క్రితం దాకా పచ్చని పొలాలతో పచ్చిక బ ళ్ళతో పరువంలోని ఆడపిల్లలా కళకళలాడిన ఈ ఊరు ంచమేసుకుని, డాబా మీద ముసుగేసుకుని పడుకుంటే, ల్లవారగానే లే, లెమ్మంటూ రావిచెట్టు పక్షుల రూపంలో, కూ అనే కూతల్తో మేలుకొలిపిన మా ఊరు-ఇప్పుడు- చూసినా మేడలూ మిద్దెలూ ఎక్కడ చూసినా సిమెంట ఇటుకలతో ఎంత బోసిపోతోంది..!? ఇంట్లో ఉక్కబోస్తే ఆరు యటకొచ్చి పచ్చిగాలి పీల్చుకునే వాళ్ళం. ఇప్పుడు-బయ చ్చి చూస్తే ఏముంటుంది? కాలుష్య భూతం దూరంగా ంచే కర్మాగారం తాలూకు పొగగొట్టంలోకి బుసకొడుతూ యటకొస్తున్నట్లుండదూ? అందులోనూ అపార్టుమెంటు క్రింది ఫ్లోరులో ఉంటాము కదా, కరెంటు పోతే వెలుతురు కూడా రాదు. కరెంటు ఉంటేనే పగలు, లేకపోతే రాత్రి. అందుకనే, అయిదు గంటల కరెంటు కోత, పన్నెండు గంటల రాత్రీ వెరసీ మాకు పదిహేడు గంటలు చీకటి, ఏడు గంటల వెలుతురూను.

మరి మీరో..? అసలుసిసలు స్వేచ్ఛాజీవులు. కరెంటు లేకుండా, గ్యాసు స్టవ్ బాధ లేకుండా హాయిగా రోజు గడిచిపోతుంది. ఇప్పుడు చెప్పండి- అలాంటి చక్కని చిక్కని పచ్చని అడవిలో ఉండకుండా అక్కడి నుంచి మా ఈ కాంక్రీటు జంగిల్లోకి వచ్చి పడతానంటారా? మూర్ఖత్వంగా లేదూ?

మీరు మన్నిస్తానంటే మీ సత్యమంగళం అడవులంత పెద్ద సత్యమొకటి చెప్తాను. మీరు ఇన్ని ఏనుగుల హత్యలు, ఇంతమంది మనుషుల మర్డర్లూ చేశారు కదా-మర్డరు చేసిన



ప్రతిసారీ మనిషికో మొక్క, లేకపోతే ఏనుగుకో మొక్క చొప్పున మీ అడవి పొలిమేరల్లో నాటుకుంటూ వస్తే ఈ పాటికి ఆ అటవీ వైశాల్యం ఇంకో కిలోమీటరు పెరిగేది కదా. నేనేమీ కామెడీగా దీన్ని వ్రాయడం లేదు. మీకా ఆలోచన రానందుకు చింతిస్తున్నాను.

మిమ్మల్ని బయటకు రావొద్దని, అడవిలోనే ఉండమనీ సలహా ఇస్తూ వ్రాస్తున్న ఉత్తరమిది. ప్రభుత్వాలు మీకు క్షమాభిక్ష పెట్టి మీరు బయటకు వచ్చినా, ఒక మామూలు మనిషిగా మీరు జీవించగలరా? ఉహూ..మీతో మాట్లాడే వారిలో, మీతో కరచాలనం చేసే వారిలో, మీ చుట్టూ ఉండే ప్రతి ఒక్కరిలో మీరంటే భయం...అది పైకి కనిపించదు. మీతో మామూలుగా మాట్లాడుతున్నా మనసులో ఏదో మూల ఇతను పేరు మోసిన గజదొంగ అనే భావం. 'ఇతనితో జాగ్రత్తగా ఉండాలి సుమా' అనే ఆలోచనలతో కూడిన హిపోక్రసీ..మీరు 'మామూలు' మనిషిలా బయట బ్రతకడమే కష్టం. మీలో అంత పరివర్తన వస్తే మర్డర్లు మానేసి అడవిలో రారాజులా ఉండడమే ఉత్తమం. ఏమంటారు? నే చెప్పగలిగింది చెప్పాను. ఆపై మీ ఇష్టం.

దయచేసి నన్ను కిడ్నాప్ చేయరూ!?

**పి.వి.రామకృష్ణ**

ఇదేం కోరిక- అని ఆశ్చర్యపోకండి. నాకు మీలాగా అడవుల్లో, ఆ ఆకుపచ్చని పరిసరాల్లో, ప్రశాంతమైన వాతావరణంలో కొద్దిరోజులు హాయిగా గడపాలని వుంది. అలా గడపాలని ఉంటే ఏ చిత్తూరు అడవులకో ఇంకెక్కడికో పోయి ఉండొచ్చు కదా అనకండి. అడవి అంటే పులులూ ఎలుగుబంట్లూ ఉంటాయిగా. వాటి నుంచి రక్షణ కోసం మీరన్న మాట. అదీ సంగతి.

మరి మీకు లాభమేమీ లేకుండా మీరు కిడ్నాప్ చేయరు కదా. అందుకని నాకు అయ్యే ఖర్చుని నేనే పెట్టుకోవడంతోబాటు నన్ను కిడ్నాప్ చేసినందుకుగాను మీకు ఓ పాతిక లక్షలు కూడా ఇస్తాను. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కలిసి రెండు కోట్లు ఇవ్వడానికి జంకినప్పుడు ఒక మామూలు పౌరుణ్ణి-నేను, పాతిక లక్షలు మించి ఇవ్వలేను కదా. కాబట్టి దయతో ఆలోచించండి.

మీ జవాబు కోసం ఎదురు చూస్తూ ఉంటాను.

ఇట్లు,

తమ అభిమాన విధేయుడు,

పాతాళ రావణ.

ఉత్తరం వ్రాయడం పూర్తి చేసి ఒకసారి గాఢంగా నిట్టూర్చాను.

హమ్మయ్య. ఇప్పుడు మనసు ప్రశాంతంగా ఉంది. ఈ ఉత్తరం నేనెలాగూ పోస్టు చేయను. పోస్టు చేయడానికి వీరప్పన్ అడ్రసు ఏమిటో తెలీకపోవడమూ, ఉత్తరాన్ని అతడికి రాని భాష అయిన తెలుగులో వ్రాయడమూ వేరే విషయాలు. కానీ కవరు మీద అంటించడానికి మూడు రూపాయలు పెట్టి స్టాంపులను కూడా కొనలేని నిర్భాగ్య స్థితి నాది. మరి ఇంత బారు ఉత్తరం ఎందుకు వ్రాశావు? అనీ, ఉత్తరంలో ఇచ్చిన పాతిక లక్షల బిల్డప్పు ఏమిటి? అనీ అంటారా? ఏం చెయ్యను?

నశించిపోతున్న సహజవనరులు, పెరిగిపోతున్న కాలుష్యం, క్రమక్రమంగా 'కాంక్రీటు జంగిల్స్'గా మారిపోతున్న మన పచ్చని సీమలను చూస్తూ ఏమీ చేయలేని నిస్సహాయస్థితి. సంఘసేవ, సాంఘిక చింతనలూ తరువాత, ముందు నా కడుపు నేను నింపుకోవడానికి, డబ్బుల్లేని అసహాయ స్థితి. ఇలాంటి పరిస్థితులలో ఆయా విషయాల మీద నా ఆవేశాన్ని చల్లార్చుకోవడానికి, పాతిక రూపాయలు కూడా లేని నిర్భాగ్యుణ్ణి నేను-అన్న అవమానంతో రగిలే నా అహాన్ని సంతృప్తిపరచుకోవడానికీ నేను ఎంచుకున్న మార్గమిది. ఇలా ఆవేశాన్నంతటినీ ఏదో విధంగా బయటకు కక్కేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుంది కదా.

ఏమంటారూ? ★

*(ఇది 'నరహంతకుడు' నుంచి 'ఏమంటారూ?' దాకా పూర్తిగా కల్పితం. కొంచెం సరదాకి, ఇంకొంచెం ఆలోచింపచేయటానికి మాత్రమే వ్రాసిన కథ అనీ మనవి. -రచయిత)*